పత్రికాప్రకటన కాకినాడ ఫిబ్రవరి 04, 2020.

జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నివాసాలుంటూ ఎటువంటి అభ్యంతరాలు లేని ఆక్రమణ స్థలాలను క్రమబద్ధీకరించుకొనే సౌలభ్యం కల్పిస్తున్నట్లు జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 463 జీ.ఓ ను జారీ చేసిందన్నారు. ఈ జీ.ఓ ప్రకారం 15 అక్టోబరు 2019 వరకు ఆక్రమించుకొన్న ఆక్రమణదారులు క్రమభద్ధీకంణ కోసం మీ సేవా కేంద్రంలో గానీ, సమీపంలో గ్రామ సచివాలయాల్లో తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డులతో నమోదు చేసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా సందేహాలుంటే స్థానిక గ్రామ సచివాలయాలతో పాటు తాహసిల్దారు, ఆర్డిఓ, జిల్లా కలక్టర్ వారి కార్యాలయాల్లో సంప్రదించవచ్చునన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు 100 గజాలు స్థలం ఆక్రమించుకుని ఉంటే కేవలం ఒక్క రూపాయితో రిజిష్ట్రేషన్ చేయించుకోవచ్చునన్నారు. 100 నుండి 300గజాలు బిపిఎల్ ఆక్రమణదారులయితే మార్కెట్ రేటు ప్రకారం జిల్లా కలక్టర్ వారి నిర్ణయంతో రిజిష్ట్రేషన్ చేయించుకోవచ్చునన్నారు. అదే విధంగా దారిద్ర్యరేఖకు ఎగువగా వున్న వారు 0 నుండి 300గజాలు స్థలం అయితే మార్కెట్ రేటు ప్రకారం జిల్లా కలక్టర్ వారి నిర్ణయంతో రిజిష్ట్రేషన్ చేయించుకోవచ్చునన్నారు. అక్రమణదారులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని త్వరితగతిన సద్వినియోగం చేసుకోవాలని జెసి లక్ష్మీశ ఆ ప్రకటనలో తెలిపారు.

( సమాచార శాఖచే జారీ)